క్లుప్తంగా

కెరమెరి ఘాట్‌పై విరిగిపడిన చెట్టు



ఘాట్ రోడ్డుపై విరిగిపడిన చెట్టు

కెరమెరి: మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి కెరమెరి ఘాట్ రోడ్డుపై చెట్టు విరిగి పడింది. దీంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రాత్రాంతా వర్షం కురవడంతో ఈదురుగాలులు వీచాయి. అనంతరం వాహనదారులు చెట్టును తొలగించడంతో సాఫీగా ప్రయాణం సాగించారు.

వర్షానికి కూలిన ఇల్లు

దహెగాం: మండల కేంద్రానికి చెందిన దాసరి ఎల్లమ్మకు చెందిన ఇల్లు మంగళవారం రాత్రి కూలింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో భారీ వర్షం కారణంగా ఇల్లు కూలిందని తెలిపింది. ఇంటి గోడలు తడిసి అవతలి వైపు కూలిపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత మహిళ కోరుతుంది.

నష్టపరిహారం చెల్లించాలి

కెరమెరి: గడిచిన వారం రోజుల నుంచి మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంటలు దెబ్బతిన్నాయి. వెంటనే అధికారులు సర్వే చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, గిరిజన నాయకుడు మడావి భరత్ భూషణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. రోజు వానలు కురుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో రైతులు సంభాజీ, తిరుపతి, దేవుశావ్, గున్వంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఆసిఫాబాద్‌అర్బన్: దొంగతనాల నియంత్రణకు ముందు జాగ్రత్తగా మండల కేంద్రంలోని వ్యాపార సంస్థల, పెట్రోల్ బంక్, గోల్డ్‌షాప్, వైన్స్‌షాప్ నిర్వాహకులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆసిఫాబాద్ ఇన్‌స్పెక్టర్ సతీష్ సూచించారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో వ్యాపార సంస్థల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏ ర్పాటు వల్ల నేరాలను అరికట్టవచ్చన్నారు. అ గంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించవచ్చన్నా రు. పని చేయని సీసీ కెమెరాలను వెంటనే రిపే రు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణంలోని వ్యాపారస్తులు పాల్గొన్నారు.

'దిందా గ్రామస్తులకు అండగా ఉంటాం'

చింతలమానెపల్లి: జల దిగ్బంధంలో చిక్కుకున్న దిందా గ్రామస్తులకు అండగా ఉంటామని మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య అన్నారు. బుధవారం మండలంలోని దిందా గ్రామానికి సమీపంలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. వాగు లోలెవల్ వంతెనపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో అక్కడికి చేరుకున్న పలువురు గ్రామస్తులతో మాట్లాడారు. నిత్యావసర వస్తువులు అందజేస్తామన్నారు. ఆయనతో పాటు నాయకులు భీంకరి నారాయణ, తదితరులున్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత

కెరమెరి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై గుంపుల విజయ్‌తో పాటు కళాకారులు విద్యుత్ తీగలతో జాగ్రత్తలు, గంజాయి వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలు, డయల్ 100, రోడ్డు ప్రమాదాలు జరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు.

మహిళకు రక్షణగా షీటీం

ఆసిఫాబాద్‌రూరల్: మహిళలకు షీటీం రక్షణ నిలుస్తుందని షీటీం సభ్యురాలు సునీత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య కళాశాలలో షీటీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలకు గురైతే వెంటనే షీటీంకు సమాచారం ఇవ్వాలన్నారు. యువతీ యువకులు వాట్సాప్, ఫేస్‌బుక్‌లో తెలియని వారితో చాటింగ్ చేయవద్దన్నారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు వెంకటేశ్వర్, స్వప్న పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కా ర్యాలయంలో ఏవోగా విధులు నిర్వర్తించిన రఫత్, ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా పని చేసిన శ్రీనివాస్ రావ్‌లను బదిలీపై వెళ్తున్న సందర్భంగా కార్యాలయం సిబ్బంది శాలు వాతో సన్మానించారు. ఇప్పటి వరకు అంకితభావంతో విధులు నిర్వర్తించినందు కు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీటీ పోచయ్య, ఆర్ఐలు సాయి, రహమత్, చిన్ను, సాయితేజ, యాసిన్, మనోహర్, లక్ష్మి, అహ్మద్, హన్నన్, హరికృష్ణ, తారు, నిసార్, తదితరులు పాల్గొన్నారు.

జలదిగ్బంధంలో గ్రామాలు

- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- బాహ్య ప్రపంచానికి దూరంగా పల్లెలు



ఉధృతంగా ప్రవహిస్తున్న అనార్‌పల్లి వాగు

కెరమెరి / బెజ్జూర్: వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నదులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో గిరిజన గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇళ్లల్లోని నిత్యావసర వస్తువులు, ఆహారధాన్యాలు పూర్తిగా తడిసోయాయి. మండలంలోని లక్మాపూర్, అనార్‌పల్లి, గోండ్‌గూడ వాగులు ఉధృతంగా ప్రవహించడంతో వాగు అవతల ఉన్న జన్కాపూర్, బోరిలాల్‌గూడ, గోండ్‌గూడ, కరంజివాడ, ఆందుగూడ, లక్మాపూర్, కొలాంగూడ, గొర్యాగూడ, టిమ్లాగూడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అసంపూర్తిగా వంతెనల నిర్మాణం

మండలంలోని లక్మాపూర్ వాగుపై నిర్మిస్తున్న వంతెన 2016లో రూ. 3 కోట్లతో ప్రారంభమై 2017లో పూర్తి కావాల్సింది. పిల్లర్లు నిర్మించి ఆరేళ్లు గడుస్తున్నాయి. ముగ్గురు కాంట్రాక్టర్లు మారినా.. ఫలితం లేకుండా పోయింది. అనార్‌పల్లి వాగుపై రూ. 5 కోట్ల నిధులతో ప్రారంభమైన వంతెన పనులు 2018కి పూర్తి కావాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు రెండు వంతెనల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. గొర్యాగూడ నదిపై ఇంకా వంతెన మంజూరు కాలేదు.

బాహ్య ప్రపంచానికి దూరంగా..

బెజ్జూర్ మండల కేంద్రంలోని 14 గిరిజన గ్రామాలు వారం రోజులుగా బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నాయి. సుస్మీర్, సోమిని, మొగవెల్లి, ఇప్పలగూడ, నాగెపల్లి, గేర్రెగూడ, పాత సోమిని, చింతలపల్లి, తలాయి, తిక్కపల్లి, భీమారం గ్రామాల ప్ర జలు భారీ వర్షాల కారణంగా మండల కేంద్రానికి రాలేకపోతున్నారు. సుస్మీర్ గ్రామ సమీపంలోని వాగు ఉప్పొంగడంతో సుస్మీర్, సోమిని, మొగవెల్లి ప్రజలు బెజ్జూర్ మండల కేంద్రానికి రాలేకపోతున్నారు. ప్రాణహిత ఉప్పొంగడంతో పంట పొలాల్లోకి వరదనీరు చేరింది. తలాయి, తిక్కపల్లి, భీమారం గ్రామాల చుట్టూ ప్రాణహిత ఉప్పొంగి ప్రవహిస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మారుమూల గ్రామాలకు రోడ్లు, వంతెనలు నిర్మించాలని గిరిజన గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వాగు దాటే ప్రయత్నం చేయొద్దు



ప్రస్తుతం వానాలు కురుస్తున్నాయి. వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో వాగు దాటే ప్రయత్నం చేయవద్దు. దాటే ప్రయత్నం చేస్తే నీటి ప్రవహానికి కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. అందుకు అడ్డకట్టగా బారికేడ్లను ఏర్పాటు చేశాం. ఆయా గ్రామాల ప్రజలు గమనించాలి.

– దత్తు ప్రసాద్, తహసీల్దార్, కెరమెరి

తాత్కాలిక ఏర్పాట్లు చేయాలి



ప్రస్తుతం వాగులో ఉన్న నీరు హెచ్చుతగ్గులు అవుతుంది. వాగు దాటలేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో కష్టాలు పడుతున్నా అధికారులకు కనికరం రావడం లేదు. వంతెన పనులు నిలిచిపోయాయి. తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయాలి.

– రాథోడ్ రవినాయక్

చింతలమానెపల్లి: మండలంలోని బాబాసాగర్ గ్రామపంచాయితీ నాయకపుగూడ, గూడెం గ్రామ పంచాయితీ శివపెల్లి, దిందా గ్రామాలు వర్షాకాలం వచ్చిందంటే జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. దిందా గ్రామం మండల కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. గ్రామానికి సమీపంలో ఉన్న వాగుపై 30 సంవత్సరాల క్రితం లోలెవల్ వంతెన నిర్మించారు. వర్షాకాలం వచ్చిందంటే నీటి ముంపుకు గురవుతుంది. గత వారం రోజులుగా దిందా గ్రామం జలదిగ్బందంలో ఉంది. నిత్యావసర వస్తువులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.గూడెం పరిధిలోని శివపెల్లి ప్రధాన రహదారికి మూడు కిలోమీటర్ల దూరమే ఉంటుంది. అయినా.. సరైన రహదారి లేక రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బాబాసాగర్ పరిధిలోని నాయకపుగూడ వాగుపై వంతెన నాలుగేళ్ల క్రితం నిర్మించారు. ఈ వాగును దాటితేనే గ్రామస్తుల అవసరాలు తీరుతాయి.



అసంపూర్తిగా లక్మాపూర్ వాగు వంతెన



దిందా గ్రామానికి వెళ్లే మార్గంలో వాగుపై వరద



నిండుకుండలా లక్మాపూర్ వాగు

విమర్శలు చేయడం సరికాదు

కాగజ్‌నగర్ రూరల్: కేంద్ర బడ్జెట్‌పై బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ గోలెం వెంకటేశ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి 26,216 కోట్లు రాష్ట్రానికి రానున్నాయని, గత ఏడాది రాష్ట్రానికి పన్నుల వాటా కింద 23,216 కోట్లు రాగా.. ఈసారి 3వేల కోట్ల రూపాయలు అదనంగా ఇస్తున్నారన్నారు. బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

తిర్యాణి ఎస్సై బదిలీ

తిర్యాణి: ఎస్సైల బదిలీలల్లో భాగంగా తిర్యాణి ఎస్సై మంచిర్యాల జిల్లాలోని తాళ్లగురిజాల పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు బుధవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తిర్యాణి నూతన ఎస్సైగా ఎవరూ బాధ్యతలు తీసుకుంటారనేది తెలియాల్సిఉంది.

ఘనంగా క్రీడా దినోత్సవం

కెరమెరి: జాతీయ విద్యా దినోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని అనేక పాటశాలల్లో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు రింగ్, బాల్, చెస్, క్యారంబోర్డు క్రీడలు ఆడించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ విద్యా దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. ఎంఎన్‌వో ఆడే ప్రకాశ్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు చంద్రశేఖర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

28న నల్లపోచమ్మ బోనాలు

కాగజ్‌నగర్ రూరల్: కాగజ్‌నగర్ పట్టణంలో ఈనెల 28న నల్లపోచమ్మ బోనాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంజయ్‌సింగ్, వనమాల రాము తెలిపారు. ఈఎస్ఐ వాటర్ ట్యాంకు పక్కన నిర్వహించే బోనాల పండుగలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మధ్యాహ్నం 2 గంటలకు బోనాలతో ఊరేగింపు ఉంటుందన్నారు.

బీసీ సంక్షేమ అధికారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ప్రణయ్

ఆసిఫాబాద్‌అర్బన్: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ అనేక అవకతవకలకు పాల్పడుతున్న జిల్లా బీసీ సంక్షేమ అధికారిపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రెకు వినతిపత్రం అందజేశారు. బీసీబంధు పథకంలో జరిగిన అవకతవకలు జరిగిన విధితము అయినప్పటికీ సరైన విచారణ జరగలేదన్నారు. బీసీ హాస్టల్స్‌లో సరిపడా సిబ్బంది లేక హాస్టళ్లలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికై నా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాయికృష్ణ, కల్లూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. జ

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వాంకిడి: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ అజయ్‌కుమార్ కేక్‌కట్ నాయకులకు తినిపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జబోరె పెంటు, మాజీ సర్పంచ్ తుకారాం, నెట్కార్ వినోద్, అశోక్ మహోల్కర్, అశుతోష్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కెరమెరి: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆయన చేసిన సేవలు, అభివృద్ధిని కొనియాడారు. మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ జెడ్పీటీసీ దుర్పతబాయి, అబ్దుల్ కలాం పాల్గొన్నారు.

లింగాపూర్: మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆత్రం ఆనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో జాదవ్ గణపతి, రమేశ్, జాటోత్ రాహుల్, కవీందర్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి



నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

కాగజ్‌నగర్‌రూరల్: కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి చూపించారని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యాసంస్థలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నిధులు ఇచ్చే యూజీసీకి కేటాయింపుల్లో భారీగా కోత పెట్టారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ నూతన భవనాలు, ఫెలోషిప్ పెంపు, హాస్టల్స్ నిర్మాణం గురించి ప్రస్తావన లేదన్నారు. బడ్జెట్‌ను సవరించి విద్యాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిరికొండ నితీష్, నాయకులు రాజ్‌మండల్, నాందేవ్, సాయిచరణ్, జ్ఞానేశ్వర్, కార్తీక్, చిత్తరంజన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు



గుంతలమయంగా దహెగాం- లగ్గాం రోడ్డు



కర్జికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా కల్వర్టు

దహెగాం: గత వారం రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్ని అధ్వానంగా మారాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్లపై గుంతలు ఏర్పడడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. మండల కేంద్రం నుంచి లగ్గాం వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. కల్వాడ నుంచి కుంచవెల్లి వెళ్లె మార్గంలో గుంతలు పడ్డాయి. గిరవెల్లి ,కర్జి మధ్యలో కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎడతెరిపి లేకుండా ముసురు



ఉధృతంగా ప్రవహిస్తున్న చింతలమానెపల్లి వాగు



చింతలమానెపల్లిలో నీట మునిగిన పొలాలు

చింతలమానెపల్లి: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. మండలంలోని బాబాసాగర్, చింతలమానెపల్లి, రుద్రాపూర్ గ్రామాలను ఆనుకుని ప్రవహిస్తున్న వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మండలంలోని దిందా, నాయకపుగూడ, శివపెల్లి గ్రామాలు ఇంకా జల దిగ్బంలోనే ఉన్నాయి. పత్తి చేన్లలో భారీగా వరద నీరు నిలిచింది.

పెంచికల్‌పేట్: మండంలోని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దవాగు, ప్రాణాహిత నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. నందిగామ, మురళీగూడ, జిల్లెడ, కమ్మర్‌గాం గ్రామాల్లో వరద నీటితో సుమారు 300 ఎకరాల్లో పత్తి చేన్లు గత మూడు రోజుల నుంచి నీటిలో మునిగి ఉన్నాయి. వరదలతో పంటలు దెబ్బతింటాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

కౌటాల: ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వాగులు, చెరువులు ఉప్పొంగి ప్రవహించాయి. ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పుష్కర ఘాట్ వద్ద వరదనీరు చేరింది. రైతులు, ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. మండలంలోని తాటిపల్లి వద్ద గల వార్ధా నది వరదనీటితో ఉప్పొంగి ప్రవహిస్తుంది.

పాఠశాలలో వైద్య శిబిరం

వాంకిడి: మండలంలోని బంబార గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆదర్శ పాఠశాలలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర్ రవిదాస్, ఏఎన్‌ఎం సునంద, ఏఎస్‌హెచ్‌ఏ లక్ష్మి, హెచ్‌ఎం దేవ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్పొరేట్ అవసరాలు తీర్చే కుట్ర

కెరమెరి: నైపుణ్యానికి పెద్దపీట పేరుతో కార్పొరేట్ అవసరాలను తీర్చే కుట్ర జరుగుతుందని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సతీశ్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. విద్యార్థులకు వడ్డీ లేని రుణాలను అందించాలని, మూడు శాతం వడ్డీని ఎత్తి వేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థి లోకానికి తీరని అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, కేంద్ర ప్రభుత్వ పాఠశాలలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు భీంరావు, రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



మాట్లాడుతున్న సీఆర్పీలు



మాట్లాడుతున్న ఉద్యోగులు

కౌటాల: సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం నాయకులు దాగం ప్రకాశ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల వద్ద నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమగ్ర శిక్షలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు సమాన పనికి- సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రతీ ఉద్యోగికి జీవిత బీమా రూ. 10 లక్షలు, ఆరోగ్య బీమా రూ. 5 లక్షలు కల్పించాలన్నారు. వెంటనే ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు దేవన్న, రవికుమార్, సిబ్బంది బానయ్య పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రెబ్బెన మండల సీఆర్పీలు దేవేందర్, మహేశ్వర్, కాగజ్‌నగర్ సీఆర్పీలు అర్జున్, మధుకర్‌లు దహెగాం మండలంలో ప్రారంభించిన బైక్‌ర్యాలీ నియోజకవర్గంలోని ఎంఆర్‌సీలు, కేజీబీవీలను సందర్శిస్తూ బుధవారం కాగజ్‌నగర్‌కు చేరుకుంది. ఈసందర్భంగా సీఆర్పీలు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని కోరారు. జీవిత బీమా రూ. 10 లక్షలు, ఆరోగ్య బీమా రూ. 5లక్షలు ఇవ్వాలన్నారు.

పెంచికల్‌పేట్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని బుధవారం సీఆర్పీలు నియోజకవర్గ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వాలు పటించుకోవడం లేదన్నారు. రెగ్యులరైజ్ చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ర్యాలీలో సీఆర్పీలు దేవేందర్, మహేశ్, సత్యనారాయణ, శేఖర్, శ్యాం, శ్రీనివాస్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

'గిరి వికాస్'పై సర్వే



వివరాలు తెలుసుకుంటున్న ఏపీవో మల్లయ్య

కెరమెరి: మండలంలోని కొలాంఝరి గ్రామంలో బుధవారం ఈజీఎస్ ఏపీవో మల్లయ్య 'గిరి వికాస్' పథకంపై సర్వే నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతులు సాగుభూముల్లో బోర్లు కావాలని ఇటీవల ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తకు దరఖాస్తు అందజేశారు. రైతులు భూమి పట్టాలు ఉన్నాయా? సాగు భూమి ఎంత ఉంది అనే వివరాలను తెలుసుకోగా.. నాలుగురికే సాగు పట్టాలు ఉన్నట్లు, మిగిలిన ముగ్గరికి పట్టాలు రాలేదన్నారు. ఆయన వెంట ఎఫ్ఏ సోము ఉన్నారు.